మకర సంక్రాంతి శుభాకాంక్షలు

భోగిభాగ్యాలతో సంక్రాంతి

- అట్టహాసంగా భోగి సంబరాలు
- కొత్తశోభను సంతరించుకున్న పల్లెలు


సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య


నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

నాయుడుపేటటౌన్: భోగి నాడు ప్రతి ఇంటా సంక్రాంతి వెలుగులు విరజిమ్మి ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ కొత్త వెలుగులు నింపాలని సుఖసంతోషాలు వెల్లివిరిసేలా దేవుడు ఆశీర్వదించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేసే సంక్రాంతి సంబరాలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలిగి సిరిసంపదలతో తులతూగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

సంతోషాలు వెల్లివిరియాలి..

వెంకటగిరి: సంక్రాంతికి ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్నలు సంతోషంగా ఉండే సమయమన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్/దొరవారిసత్రం: సంక్రాంతి సంబరాల్లో భాగంగా తొలిరోజు భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాతవస్తువులను భోగి మంటల్లో వేసి నూతన వెలుగులకు స్వాగతం పలికారు. పట్టణంలోని మార్కెట్ సెంటర్ వద్ద వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ హనీఫ్ ఆధ్వర్యంలో యువత పెద్దఎత్తున భోగి మంటలు వేసి మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. మహిళలు ఇళ్ల ముంగిట రంగవల్లులు వేశారు.

గూడూరులో..

గూడూరు/చిల్లకూరు/వాకాడు: గూడూరులో గ్రామదేవత శ్రీ తాళమ్మ తల్లి ఊరేగింపును ప్రజలు శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. శనివారం వేకువ జామునే లేచి భోగి మంటలు వేశారు.


నాయుడుపేట పట్టణంలోని పడమటి వీధిలో భోగిమంటలు వేస్తున్న యువత

వెంకటరిలో..

సైదాపురం/డక్కిలి/వెంకటగిరిరూరల్/రాపూరు: గ్రామాల్లో ప్రజలు భోగిమంటల్లో పాత వస్తువులను వేసి కొత్త ఆశలకు స్వాగతం పలుకుతూ ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు సొంతూర్లకు రావడంతో పండుగ శోభ సంతరించుకుంది. మండల కేంద్రం సైదాపురంలో స్నేహం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు.

రైతు బజారును త్వరలో ప్రారంభిస్తాం

– ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: అధునాతనంగా రూపుదిద్దుకున్న రైతు బజారుతో పాటు త్వరలో పూర్తికానున్న కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నట్లు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. పట్టణంలోని ఐసీఎస్ రోడ్డు ప్రాంతంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్‌ను, నిర్మాణ దశలో ఉన్న మార్కెట్‌ను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక తొలిసారిగా రైతు బజారు నిర్మాణానికి రూ 1.15 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు అన్ని హంగులతో అధునాతనంగా రైతు బజారు నిర్మాణం పూర్తయిందన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభించేలా గత మూడు రోజులుగా సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. పట్టణ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్వరలో ఆటోనగర్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు మురళి, అజీజ్ తదితరులు ఉన్నారు.


కూరగాయల మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

గూడూరు: చేనేత కార్మికులకు రాష్ట్రప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం పట్టణ సమీపంలోని చెన్నూరు గ్రామంలో చేనేత కార్మికులతో చర్చించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నేతన్న నేస్తం పథకం ద్వారా ప్రతి చేనేత కార్మికున్ని ఆదుకున్నామని తెలిపారు. అనంతరం ఆయన ఇటీవల శబరిమల నుంచి వస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన పార్టీ నాయకులు రాజేష్, శంకరయ్యను పరామర్శించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

గూడూరు: పట్టణంలోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండుగ నాడు పప్పు అన్నం అందించడం ఎంతో సంతృప్తి ఇస్తోందని దాత మోడనూరు సురేష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని గమళ్లపాళెం ప్రాంతంలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ వెంకయ్యస్వామి పీఠం గాలిపాళెం, సురేష్‌రెడ్డి, ఆయన సతీమణి శాంతి దాతృత్వంతో భోగి పండుగ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.


వృద్ధులకు అన్నదానం చేస్తున్న దాతలు

భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం

నాయుడుపేటటౌన్ : పట్టణంలోని వాసవీ కన్యాక పరమేశ్వరి కల్యాణ మండపంలో శనివారం రాత్రి గోదాదేవి కల్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కృష్ణ భగవానుని, గోదాదేవి కల్యాణోత్సవం వేద పండితుల ఆధ్వర్యంలో కనుల పండువగా జరిగింది. ధనుర్మాసం ప్రారంభం నుంచి శ్రీకృష్ణుని ఆలయం వద్ద గోదాదేవికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.


గోదాదేవి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలోని కలవకొండ గ్రామంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్ల విగ్రహాలను అలంకరించి వేద మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. ఉపాధ్యాయులు మంజుశ్రీ, వెంకటసాయి చైతన్య, మోనిషా ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ చైర్మన్ ఆనంద్, ఆలయ ఈఓ నవీన్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ జానకిరామిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.


కల్యాణోత్సవ ఘట్టంలో మాంగళ్యధారణ తంతు నిర్వహిస్తున్న వేద పండితులు

సుందరరామిరెడ్డికి ఘన నివాళి

నాయుడుపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓడూరు సుందరరామి రెడ్డి మృతి నేపథ్యంలో శనివారం ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఓడూరు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణంలోని ఇండియన్ బ్యాంక్ సమీపంలో ఉన్న ఓడూరు నివాసానికి వెళ్లిన సుందరామిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు వ్యక్తం చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, మురళీధర్ రెడ్డిని పరామర్శించారు. స్థానికులు నాయకులు పాల్గొన్నారు.


సుందరరామిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ వాకాటి, ఇతర నాయకులు

కనుమరాయ కొండపై ప్రత్యేక పూజలు

గూడూరురూరల్ : మండల పరిధిలోని కనుమరాయకొండపై వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో భోగి పండుగను పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసిన టీ టీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, వ్యాపారవేత్త బత్తల సుబ్బారెడ్డికి ఆల య కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపా రు.

గిరిజనులకు దుస్తుల పంపిణీ

చిల్లకూరు : మండలంలో భోగి పండుగను పురస్కరించుకుని శనివారం నాంచారమ్మపేట, నక్కల కాలువ కండ్రిగ, కడివేడులోని రాజగోపాల్‌రెడ్డి గిరిజన కాలనీల్లోని గిరిజనులకు ఆర్‌ఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధినేత శ్రీనివాసులు, అధ్యక్షుడు రాజనేని పిచ్చయ్య నాయుడు, ప్రతినిధులు పాల్గొన్నారు.

శోభాయమానంగా వీధులు

నాయుడుపేటటౌన్: సంక్రాంతిని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలోని ప్రధాన వీధులన్నీ విద్యుత్ దీపాలంకరణలతో శోభాయమానంగా మారాయి. మూడురోజుల పాటు ఏటి పండుగ వేడుకలను నిర్వహించేందుకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ కటకం దీపిక, పాలక మండలి సారథ్యంలో ప్రధాన రహదారులతో పాటు స్వర్ణముఖి నది కాజ్‌వే వరకు విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు.